సాంఘిక, ఆర్థిక పోరాటాలు
బొమ్మ బొరుసు వంటివి !

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని
రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !

# చార్వాక కేలండర్



చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 240. ✆ 9290619550

E-Mail : voiceofcharwaka@gmail.com
Website : www.charvaka.co.in

చార్వాక శకం : 5026 బూటకపు శకం : 2026

## తెలుగు భాష ఔన్నత్యం

సీ. తెలుగు భాష యనునది యొక పులకరింత
ఒక సంచలనమును నొక యశస్సు

ఒక నిత్య చైతన్య మొకకాంతి యొక క్రాంతి
యొక దీప్తి ఒక ఆర్తి యొక వరమ్ము

ఒక ప్రభంజనమును నొక స్ఫూర్తిమంతమ్ము
ఒక విధ స్పందన యొక శరమ్ము

ఒక రీతి విస్ఫోట మొకరీతి విజ్ఞత
ఒక దార్శనికతయు నొక సుమమ్ము

ఒక పల్కరింతయు నొక కల్వరింతయు
ఒక దివ్వె యొక దీవి యొక స్రవంతి

ఒక అమృతపుధార యొక యాత్మబంధువు
ఒక జ్ఞానసింధువు నొక యుషస్సు

ఒక మార్గదర్శినీ యొక దివ్యశోభినీ
ఒక భూమి కొక వేది కొకరవమ్ము

ఒక వేడ్క యొక పీఠి యొక కళారసఝురి
ఒక చరిత వెలుంగు నొక చెలంగు

తే.గీ. ఒక రసజ్ఞత యొక వింత యుచ్ఛరణము
ఒక విశిష్టత యొక కళ యొక సుఖంబు
ఒక విశేషత యొక దిశ యొక వనమ్ము
మా తెలుగు భాష అవనిపై మధురభాష

– డా॥ అయినాల మల్లేశ్వరరావు
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

ప్రచురణ :
చార్వాకాశ్రమం

నాస్తిక సమాజం
చార్వాక ఆశ్రమం
ప్రశ్నతోనే నరుడు పరిణామమొందెను

నిర్వహణ :
నాస్తిక సమాజం

సైన్సు కందనట్టి సత్యాలు తన కేవో
తెలియు ననుచు మతము పలుకుచుండు:
మతము మాయ, దాని మాటలు మాయరా!
నవయుగాల బాట నార్లమాట

## నాస్తిక సమాజం

- నాస్తికులు దోపిడీవర్గంలోనూ వున్నారు. వారు కేవలం నాస్తికులు. అలాంటి నాస్తికుల వల్ల ఏ ప్రయోజనమూ పీడిత ప్రజలకు కలగదు. నాస్తికత అనేది దోపిడీ మూలాలను తెలుసుకునేదిగా, దోపిడీవర్గ కుతంత్రాలను కనుగొనేదిగా, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడేదిగా వుండాలి. దోపిడీ నుండి కష్టజీవుల విముక్తి కోసం జరిగే కృషికి నాస్తికవాదాన్ని తోడుచేసి, ఈ దోపిడీ సమాజాన్ని కూల్చడానికి రామకృష్ణగారు 'నాస్తికసమాజాన్ని' స్థాపించారు.
- కుల, మత వర్గ భేదాలు లేని సమసమాజ నిర్మాణమే నాస్తిక సమాజ లక్ష్యం. ఈ లక్ష్యసాధనకై చేసిన కొన్ని కార్యక్రమాల వివరాలు :
- 1977వ సంవత్సరంలో జాతీయ నాస్తిక మహాసభలను మూడు రోజుల పాటు చార్వాక విద్యాపీఠంలో నిర్వహణ. దీనికి ఏ.టి. కోవూరుగారు ముఖ్యఅతిథిగా వచ్చారు.
- జిల్లెళ్లమూడి అమ్మ, సత్యసాయిబాబా, ముమ్మిడివరం బాలయోగి, నంబూరు దగ్గరున్న కాళీకృష్ణ, బాలసాయిబాబా మొదలగు వారి మాయాజాలాన్ని పటాపంచలు చేస్తూ కరపత్రాలు వేయటం సభలు నిర్వహించడం.
- విజయవాడకు సత్యసాయిబాబా వచ్చినపుడు మిగతా ప్రజాసంఘాలతో కలసి నిరసన ప్రదర్శన.
- తెలంగాణ ప్రాంతంలో నేటికీ కొనసాగుతున్న బాణామతి, చేతబడి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా 15 రోజుల క్యాంపెయిన్.
- కొండమొదలు ప్రాంతంలో ప్రజలలో వున్న మూఢనమ్మకాలను పోగొట్టటానికి రెండు నెలలపాటు మ్యాజిక్‌షోలు, సభలు నిర్వహించడం.
- తిరుపతిని వాటికన్ సిటీగా మార్చాలన్న ప్రభుత్వ ఆలోచనలను వ్యతిరేకిస్తూ సభలు, ఆందోళనా కార్యక్రమాల నిర్వహణ.
- ప్రముఖ భౌతికవాది "ప్రేమానంద్"తో కలిసి రాష్ట్ర వ్యాపితంగా అనేక ఇంద్రజాల ప్రదర్శనలు.
- 'రామ రథయాత్ర'కు సవాలుగా రాముడి ఖడ్గానికి బలయ్యాడని చెప్పబడుతున్న 'శూద్ర శంబుకుని రథయాత్ర' నిర్వహణ.
- ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణంలో భాగంగా 1992 సంవత్సరం నుండి 'నాస్తికమేళా' నిర్వహణ.
- అణువిద్యుత్ కేంద్రాలకు వ్యతిరేకంగా కార్యక్రమాల నిర్వహణ.
- కుల నిర్మూలనలో భాగంగా వందలాది, కులాంతర, మతాంతర వివాహాల నిర్వహణ.
- విగ్రహాలు పాలు తాగడం, విగ్రహాల నుండి విభూది రావడంపై శాస్త్రీయ వివరణ ఇచ్చి ప్రజలను చైతన్యపరచడం.
- పౌర, ప్రజాస్వామిక, మహిళా హక్కుల పరిరక్షణ ఉద్యమాలతో కలసి అనేక కార్యక్రమాల నిర్వహణ.
- పుట్టపర్తి సత్యసాయిబాబా మహిమలను సవాల్ చేస్తూ పుట్టపర్తిలో ధర్నా నిర్వహణ.

## చార్వాకాశ్రమం

- నాస్తిక శాస్త్రీయ భావజాలం విస్తృత ప్రజానీకంలోకి వెళ్ళేందుకై ఒక సాంస్కృతికోద్యమ కేంద్రం అవసరమని గుర్తించిన రామకృష్ణగారు, మూఢనమ్మకాలను, అశాస్త్రీయ భావాలను లేత మనసుల్లోకి ఎక్కించే దుష్ట సంప్రదాయానికి భిన్నంగా ప్రత్యామ్నాయ విద్యావిధానంగల పాఠశాలను ప్రారంభించాలన్న ఆలోచన, ఆశయానికి రూపకల్పన చేస్తూ 1973 సంవత్సరంలో 'ప్రగతి విద్యావనం' పేరుతో పాఠశాలను ప్రారంభించారు.
- ప్రాచీన భారత భౌతికవాదులైన చార్వాకులు, లోకాయతుల ఆలోచనాధారను మార్క్సిజంతో మేళవించి ప్రజానుకూలమైన సంస్కృతిని నిర్మించడానికి పునాదులు వేసే పాఠశాలను ఏర్పాటు చేశారు.
- దేశీయ తత్వశాస్త్రంలో భౌతికవాదంతో కూడిన చార్వాక దర్శనాన్ని సూచిస్తూ స్కూలు పేరును 'చార్వాక విద్యా పీఠం'గా మార్పు.
- ప్రశ్నించటం, తర్కించటం, మేధోవికాసానికి ఉపయోగపడే లక్షణాలను పిల్లల్లో ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో పాఠశాల కార్యక్రమాలు.
- మాతృభాషలోనే విద్యాబోధన సాగాల్సిన ఆవశ్యకతను గుర్తించి దానిని అమలు చేయడం.
- సమాజాన్ని, సమాజ పరిణామ క్రమాన్ని ప్రస్తుత పరిస్థితులను వాటి మూలాలను తెలియజెప్పి, పిల్లల్లో భౌతికవాద పునాదిని వేయటానికి కృషి.
- కులమతాలను అంతం చేసే వైపుగా, పీడననంతం చేసే వైపుగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించటం.
- మతప్రసక్తి, దైవప్రసక్తి లేని పాఠ్యగ్రంథాల ప్రచురణ.
- హోమియో, ఆయుర్వేదం, ఆక్యుపంక్చర్, అల్లోపతి, వైద్యశిబిరాలను గ్రామాలలో నిర్వహించి, భూత వైద్యులచేత మంత్రాలు పెట్టించుకోకూడదని ఆరోగ్యం పట్ల శాస్త్రీయ భావనను ప్రచారం.
- ఆశ్రమంలో సంస్కర్తల, ప్రగతిశీలవాదుల, ప్రాచీన భౌతికవాదుల విగ్రహాలు ఏర్పాటు.
- భగవద్గీతకు ప్రత్యామ్నాయంగా 'చార్వాకగీత' సంస్కృత శ్లోకాలలో రాసి, వ్యాఖ్యానంతో ఆడియో క్యాసెట్‌గా విడుదల.
- దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన కాలంలోనూ, అంతకు ముందు కూడా చార్వాకాశ్రమం ఎందరో దేశభక్తులకు ఆశ్రయమిచ్చింది.
- మార్క్సిజాన్ని నమ్మిన వివిధ సంఘాలకు సంబంధించిన కార్యకర్తలు, నాయకులు చార్వాకాశ్రమానికి సుపరిచితులే.
- చార్వాక విద్యాపీఠంలో నాస్తిక ప్రజాసాహిత్యం ముద్రణ కొరకు ముద్రణాలయము ఏర్పాటు చేశారు. లోకాయత ప్రచురణలు, చార్వాకాశ్రమ ప్రచురణల పేరుతో ప్రచారం.
- 'నాస్తికయుగం', 'నాస్తికత్వం', 'చార్వాకం', 'వాయిస్ ఆఫ్ చార్వాక' మొదలగు పత్రికల ప్రచురణ.
- 1982 సంవత్సరము నుండి చార్వాక కేలండర్ పేరుతో నాస్తిక కేలండర్ ముద్రణ.
- ప్రతి సం॥ నాస్తిక అధ్యయన తరగతుల నిర్వహణ.

## ఈ కేలండర్ గురించి

**శకాల సంగతి :**

ప్రస్తుతం క్రీస్తుశకం వాడుకలో వుంది. క్రీస్తు పుట్టినప్పటినుంచీ కాలాన్ని లెక్కించటం మొదలైందని అంటారు. క్రీస్తు జన్మే అబద్ధం, ఇది క్రైస్తవ మత ప్రచారకుల ఎత్తుగడ మాత్రమే. క్రీస్తు శకం ఒక్కటే కాకుండా ప్రపంచంలో చాలా శకాలు ప్రచారంలో వున్నాయి. అయితే ప్రపంచం మొత్తం మీద కాలం గుణించటం ఒకే మాదిరిగా వుండాలనే భావం రావటంతో యిష్టం వున్నా లేకపోయినా అన్ని దేశాలవాళ్ళు దీన్ని ఆమోదించటం జరుగుతోంది. కాకపోతే సోషలిస్టు దేశాలు కూడా దీన్ని పాటించటంలో అర్థం లేదు.

మన దేశంలోనే విక్రమార్క శకం, శాలివాహన శకం లాంటివి వున్నాయి.

**దీని సంగతి :**

క్రీస్తు జన్మ అబద్ధం కాబట్టి క్రీస్తు శకాన్ని బూటకపు శకంగా భావించటం జరిగింది. చార్వాక ఉద్యమం క్రీస్తు శకానికి ముందు దాదాపు 3000 సం॥రాల నుంచి వుందనే ప్రచారం వుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని చార్వాక శకాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. అంతకు ముందు జరిగిన ఘటనల్ని చా.పూ. అని లెక్కించుకొనవచ్చు. ఇది నా భావన మాత్రమే.

మొత్తం మీద సోషలిస్టు దేశాలైనా ఆలోచించి మతాన్ని వివిధ రంగాల్లో జొరనీయకుండా చేయటం కోసం ఏదైనా ముఖ్యఘట్టాన్ని ప్రమాణంగా తీసుకొని కాలం కొలవటం మొదలు పెడితే మంచిది. మతం పట్టు సడలుతుంది.

ఆదివారం గాక బుధవారం మొదటిరోజుగా తీసుకొన్నాను. ప్రస్తుతం మనం బుధవారాన్ని ఏ మతానికి వాడుకోవడటం లేదు. అందుకే దీంట్లో బుధవారానికి ప్రాధాన్యం యిచ్చాం.

ముఖ్యమైనవారి పుట్టుకలు, మరణాలు, తేదీలు యిచ్చాం. కొన్ని ముఖ్య ఘట్టాల్ని గ్రహించాం; కొన్ని రోజుల్ని పండుగ దినాలుగా ప్రకటించాం. భౌతికవాదులు తప్పకుండా వీటిని అమలు పరుస్తారని ఆశిస్తాం. లేకపోతే మన సంస్కృతికి రూపమే లేకుండా పోతుంది.

నెలల పేర్లు ఆయా కాలల్లో వుండే శీతోష్ణ పరిస్థితులను బట్టి పెడదామన్న తలంపు కలిగింది; కాని అది అంతగా అతుకుతున్నట్టు కనిపించలేదు.

కాగా ఆయా రంగాల్లో ప్రపంచంలో శ్రమించి, జీవితాల్ని అందుకై త్యాగం చేసిన త్యాగధనుల పేర్లు మంచిదని భావించి యిట్లా చేశాం. వీరేగాక చరిత్రలో యింకెంతోమంది త్యాగమూర్తులున్నారు. కాని యిక్కడ మనకు పన్నెండు నెలలే గదా వుంది. అందుకని పన్నెండుమందినే తీసుకోవలసివచ్చింది. వీరు మాత్రమే గొప్పవారనీ, తక్కినవారు తక్కువవారనీ తలంపరాదు.

ఇది కేవలం పంతం కోసం చేస్తున్న పనిగా తలంపక భౌతికవాద సంస్కృతి నిర్మాణానికి సోపానంగా పనికివస్తుందేమోనన్న తపనతో చేస్తున్న ప్రయత్నంగా భావించాలని మిత్రులకు మనవి చేస్తున్నా... **- బి. రామకృష్ణ**

1-7-1939 - 18-4-2007

*****

ఇది 5026 సం॥ర కేలండర్. గత కేలండర్లకు మిత్రుల నుంచి ఎంతో ఆదరణ, ప్రోత్సాహం లభించాయి. దీన్ని కూడా అట్లాగే ఆదరిస్తారని భావిస్తున్నాము.

ఈ కేలండర్‌లో ప్రచురించిన వ్యాసానికి డా॥ ఆర్.కె. మరియు కె. రవిబాబు గార్ల వ్యాసాలు ఆధారం.

**- చార్వాకాశ్రమం**

సాంఘిక, ఆర్థిక పోరాటాలు
బొమ్మ బొరుసు వంటివి !

?

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని
రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !

# చార్వాక కేలండర్




చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 240. ✆ 9290619550

E-Mail : voiceofcharwaka@gmail.com

Website : www.charvaka.co.in




## హేతువాదం - మానవవాదం - నాస్తికవాదం

భావం లేదా చైతన్యం ప్రధానం. పదార్థం ద్వితీయం అంటుంది భావవాదం. సమాజంలో ఉన్నోళ్ళు, లేనోళ్ళు వున్నారంటే కారణం సామాజిక స్థితిగతులు కాదు. గత జన్మల కర్మల ఫలితమే.

అంతెందుకు? 'శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు' అనే సామెత వుంది. దానిలో భావవాద సారాంశం మొత్తం ఇమిడి వుంది. ఇక్కడ ఏం జరిగినా దానికి మూలం ఇక్కడ లేదు. ఈ జగత్తుకి అంటే పదార్థానికి వెలుపల మాత్రమే వున్నదని దాని భావం.

పదార్థం ప్రధానం. భావం లేదా చైతన్యం ద్వితీయం అంటుంది భౌతికవాదం.

అంతా పదార్థమే. పదార్థం మినహా మరేమీలేదు. కార్యం, కారణం అన్నిటికీ మూలం పదార్థమే. భావం లేదా చైతన్యంకు ముందే పదార్థం వుంది. పదార్థ పరిణామక్రమంలోనే భావం లేదా చైతన్యం పుట్టింది. పదార్థం శాశ్వతమైనది. అది నిత్యం, సత్యం.

సామాజిక, ఆర్థిక అసమానతలకు కారణం సమాజంలోనే వుంది. అమలులోవున్న ఆర్థిక, రాజకీయ విధానాలే ఆ అసమానతలను సృష్టించాయి. ఇతరేతర శక్తుల ప్రమేయం లేదు.

భావవాదానికి నమ్మకం పునాది, కుతర్కం. ప్రశ్నలకి తావులేదు. మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తుంది. అభివృద్ధి నిరోధకమైనది. భౌతికవాదం కార్యానికి గల కారణాన్ని అన్వేషిస్తుంది. సైన్సు విజయాలతో భౌతికవాదం నిరంతరం నూతన శిఖరాల నందుకుంటుంది.

సైన్సు, భౌతికవాదం ఒకదానినొకటి ప్రభావితం చేసుకొంటూ అభివృద్ధి చెందుతాయి.

### భౌతికవాదం (Materialism)

అంతా పదార్థమే. అది ఘన, ద్రవ, వాయు, ప్లాస్మా రూపాలలో వుంటుంది. ఒక దాని నుండి మరో దానికి రూపాంతరం చెందుతుంది. పదార్థం సృష్టింపబడదు. నాశనం గావింపబడదు. దానికి ఆది, అంతము లేదు. ఇటు పరమాణువులు, ప్రాథమిక కణాలు, అటు నక్షత్ర మండలాలు, విశ్వాంతరాళం, ఎటుచూసినా అనంత విశ్వమే. గణితంలో '0'కి దిగువన, ఎగువన ఎంత దూరం వెళ్లినా అగుపించేది అనంతమే. పదార్థంలో శక్తి ఇమిడి వుంటుంది. శక్తి కూడా పదార్థమే ($E=mc^2$)

విశ్వంలో ఏదీ విడిగా లేదు. అన్నీ పరస్పరం పెనవేసుకొని ఒక దానికొకటి ప్రభావితమవుతూ అభివృద్ధి చెందుతాయి. పరమాణువుల కలయిక వలన అణువులు, అణువుల సముదాయంతో వస్తువులు ఏర్పడినాయి. ఇవి గురుత్వాకర్షణ శక్తి గల భూమితో ముడిపడి వున్నాయి. ఏకకణ జీవులు, జలచరాలు, జంతువులు, నరవానరాలు, నరుల మధ్య పరస్పర సంబంధం లేకుంటే జీవ పరిణామమే లేదు.

పదార్థానికి జడత్వం లేదు. ప్రతిదీ మారుతుంది. చలనంతో వుంటుంది. ప్రాణి పుడుతుంది, గిడుతుంది. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుంది. ఎలక్ట్రాన్ సెకండుకు 3 లక్షల కి.మీ. వేగంతో కేంద్రకం చుట్టూ తిరుగుతుంది. ఈ చలనం వలనే అవి మనుగడలో వున్నాయి. చలనం లేని పదార్థం లేదు. పదార్థానికి చలనమే గాదు, నిర్దిష్ట స్థలము, కాలము కూడా వున్నాయి. ఉదా॥ ఈ విశాల విశ్వంలో విత్తనం కొంత స్థలాన్ని ఆక్రమిస్తుంది. అది మొక్కగా మారటానికి కొంత కాలం పడుతుంది. ఆ తర్వాత మొక్కకి కొంత స్థలం, కాలం అలాగే పరమాణువులు, నక్షత్రాలు, ఏకకణ జీవులు, మనుష్యులు... ఒక దాని తర్వాత మరొకటి. ఈ ప్రయాణం అనంతం.

## కపిల (జనవరి) 2026 కణాద (ఫిబ్రవరి)

| కపిల (జనవరి) | | | | | | కణాద (ఫిబ్రవరి) | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | 7 | 14 | 21 | 28 | బుధ | | 4 | 11 | 18 | 25 |
| 1 | 8 | 15 | 22 | 29 | గురు | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | శుక్ర | | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | శని | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | ఆది | 1 | 8 | 15 | 22 | |
| 5 | 12 | 19 | 26 | | సోమ | 2 | 9 | 16 | 23 | |
| 6 | 13 | 20 | 27 | | మంగళ | 3 | 10 | 17 | 24 | |

3. చెరబండరాజు జయంతి (1939)
సావిత్రిబాయి పూలే జయంతి (1831)
ఉపాధ్యాయ దినోత్సవం
8. గెలిలియో వర్ధంతి (1642)
10. ఫ్రాన్సిస్కో ఫెర్రర్ గార్డియా జననం
15. త్రిపురనేని రామస్వామి జననం (1887)
16. త్రిపురనేని రామస్వామి మరణం (1943)
19. కపిల జయంతి
21. లెనిన్ మరణం (1924)
21. రావిపూడి వెంకటాద్రి వర్ధంతి
26. భారతదేశపు అధికారపు మార్పిడి చట్టబద్ధం చేయబడ్డరోజు
26. ఎం.ఎన్. రాయ్ వర్ధంతి (1954)
29. థామస్ పేన్ జన్మదినం
29. జోసెఫ్ సైమ్స్ జననం
30. గాంధీ హత్య (1948)
30. చార్లెస్ బ్రాడ్లా మరణం (1891)

2. బెర్ట్రాండ్ రస్సెల్ మరణం (1970)
ప్రపంచశాంతి దినోత్సవం
9. రావిపూడి వెంకటాద్రి జయంతి
11. థామస్ ఆల్వా ఎడిసన్ జయంతి
12. ఛార్లెస్ డార్విన్ జననం (1809)
14,15 **34వ నాస్తికమేళా**
15. గెలిలియో జయంతి (1564)
17. బ్రూనో మరణం (1600)
19. కోపర్నికస్ జయంతి
20. కణాద జయంతి
గోవింద పన్సారే హత్య (2016)
21. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
24. జాన్ గూటెన్ బర్గ్ జయంతి
27. చంద్రశేఖర్ ఆజాద్ వీరమరణం (1931)
28. జాతీయ సైన్స్ దినోత్సవం

సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు వంటివి !

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !

?

# చార్వాక కేలండర్




చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 240. ✆ 9290619550

E-Mail : voiceofcharwaka@gmail.com

Website : www.charvaka.co.in




**గతితర్కం (Dialectics)**

“గతి” అంటే గమనం, చలనం, మార్పు. ‘తర్కం’ అంటే వాదన. గ్రీకులో Dialectics అంటారు. ఒక విషయం గురించి ఒక వాదన. దానికి వ్యతిరేకంగా ప్రతి వాదన. ఈ రెండిటి మధ్య సంఘర్షణ. ఈ సంఘర్షణ నుండే సత్యం వెలువడుతుంది. ఈ సత్యాన్వేషణ ఒక నిరంతర ప్రక్రియ.

భౌతికవాదులు కొన్ని కొన్ని తేడాలతో వివిధ పేర్లతో వ్యవహరిస్తున్నారు. స్థూలంగా వారిని హేతువాదులుగా (Rationalists), మానవవాదులుగా (Humanists), నవ్యమానవవాదులుగా (Radical Humanists), స్వేచ్ఛా ఆలోచనాపరులుగా (Free thinkers), నాస్తికులుగా (Atheists), మార్క్సీయ నాస్తికులు (Marxist Atheists) గా పిలుచుకుంటున్నాం.

**హేతువాదం (Rationalism)**

హేతువు అంటే కారణం, దేనినైనా గుడ్డిగా నమ్మకపోవడం, దేనికైనా కారణాలను అన్వేషించడం, తార్కికంగా ఆలోచించడమే జ్ఞానానికి, సత్యానికి ఆధారం అని నమ్మడం. జ్ఞాన సంపాదనకు హేతువే నమ్మదగిన ఆధారం అని విశ్వసించడం.

ఇది కూడా భౌతికవాదమే, జగత్తు పరిణామక్రమంలో ఏర్పడినదనీ, అతీతశక్తులు ఏవీ లేవని నమ్ముతుంది. హేతువాదం ఒక ఆలోచనా విధానం. హేతువాదులు కేవలం భౌతిక ప్రపంచ ఉనికిని మాత్రమే గుర్తిస్తారు. అయితే వారు ఈ భౌతిక ప్రపంచం మరింత మెరుగవటానికి సామాజిక సమస్యలను కూడా హేతుదృష్టితో పరిశీలించి, విశ్లేషించి కృషి చేసే కర్తవ్యం కూడా చేపట్టాలి. కేవలం సృష్టి విషయంలో హేతుదృష్టిని కలిగి వుండటం వల్ల సమాజానికి ఒరిగేదేమీ వుండదు.

దీనిని కార్యకారణవాదం (Cause and Effect) గా పొరబడగూడదు. ప్రతి కార్యానికీ ఒక కారణం వుంటుంది అని చెప్పే దీనిని ఆచారాలు, సంప్రదాయాలు పాటించే వారు కూడా ఉపయోగించి తామూ తార్కికంగా ఆలోచిస్తున్నామనుకుంటారు. ఉదాహరణకు: ఇంటి ముందు ముగ్గువేస్తే, ఆ సున్నం ఘాటుకు సూక్ష్మజీవులు చనిపోతాయని తర్కం చెబుతారు. ఇపుడు సర్వత్రా వ్యాపిస్తున్న కాలుష్యాన్ని ఆ ముగ్గు అడ్డుకోలేదు గదా! ఇంటి ముందు ముగ్గువేయకపోతే ఏదో అపారమైన నష్టం వాటిల్లినట్లు బాధపడేవారెందరో మన చుట్టూ వున్నారు. ఇప్పుడు అపార్ట్‌మెంట్లలో ముగ్గుకు బదులు ప్లాస్టిక్ డిజైన్లు వాకిలి ముందు అంటిస్తున్నారు. అంటే అది ఒక మూఢవిశ్వాసంగా మారిందన్నమాట. ఇలా సంప్రదాయవాదులు తాము పాటించే అనేక ఆచారాలకు కార్యకారణ సంబంధం చెబుతారు. కాని అవి తర్కానికి నిలబడవు.

**మానవవాదం (Humanism)**

దీనిని అనుసరించేవారిని మానవవాదులు (Humanists) అంటారు. వీరి సంస్థను హ్యూమనిస్టు అసోసియేషన్ అని పిలుస్తారు.

అతీంద్రియ శక్తులు, దైవంపై ఆధారపడకుండా, మానవ అనుభవాలపైన ఆధారపడేవాదం ఇది. సామాజిక బాధ్యతలకు ప్రాధాన్యతనిస్తుంది. మానవజాతి గౌరవం (Dignity) విలువలను గుర్తిస్తుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి హేతువును (Reason) శాస్త్రీయ పద్ధతిగా స్వీకరిస్తుంది. మానవ సంక్షేమం కేంద్రంగా కార్యక్రమాలు చేబడుతుంది. నైతిక విలువలు ఎవరో దేవుడు నిర్దేశించినవి కాదనీ, సామాజిక అవసరాల నుండి రూపుదిద్దుకున్నవేనని నమ్ముతుంది. వ్యక్తిగత హుందాతనం (Dignity) కొరకు కృషిచేస్తుంది. విశ్వసృష్టి గురించి శాస్త్రీయ పద్ధతిని మానవవాదులు నమ్ముతారు. మానవుల, ఇతర జీవుల సంక్షేమం కోరతారు. క్లుప్తంగా చెప్పాలంటే ప్రపంచాన్ని మార్చగల స్థితిలో మానవుడు వుంటాడు.

## 2026

| భగత్‌సింగ్ (మార్చి) | | | | | | కోవూరు (ఏప్రిల్) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 4 | 11 | 18 | 25 | బుధ | 1 | 8 | 15 | 22 | 29 |
| | 5 | 12 | 19 | 26 | గురు | 2 | 9 | 16 | 23 | 30 |
| | 6 | 13 | 20 | 27 | శుక్ర | 3 | 10 | 17 | 24 | |
| | 7 | 14 | 21 | 28 | శని | 4 | 11 | 18 | 25 | |
| 1 | 8 | 15 | 22 | 29 | ఆది | 5 | 12 | 19 | 26 | |
| 2 | 9 | 16 | 23 | 30 | సోమ | 6 | 13 | 20 | 27 | |
| 3 | 10 | 17 | 24 | 31 | మంగళ | 7 | 14 | 21 | 28 | |

3. అలెగ్జాండర్ గ్రహంబెల్ జయంతి (1847)
5. స్టాలిన్ వర్ధంతి, (1953)
8. అంతర్జాతీయ మహిళా దినోత్సవం (1910)
10. సావిత్రీభాయి పూలే వర్ధంతి (1897)
14. కారల్ మార్క్స్ మరణం (1883)
18. కమ్యూనిస్టు ప్రణాళిక ప్రకటన
18. ప్యారిస్ కమ్యూన్ ఏర్పాటు
19. ఉగాది
20. న్యూటన్ వర్ధంతి
23. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల ఉరి (దీక్షాదినం) (1931)
25. వేమన జయంతి
28. మాక్సిం గోర్కి జననం (1868)

6. జేమ్స్ వాట్ జయంతి
10. ఎ.టి. కోవూర్ జననం (1898)
11. జ్యోతిరావు పూలె జననం (1827)
12. అంతరిక్షంలో మానవ ప్రవేశం (యూరి గగారిన్)
14. జలియన్ వాలాబాగ్ దురంతం (1919)
14. అంబేద్కర్ జయంతి (1891)
16. వీరేశలింగం జననం (1848)
18. చార్వాక రామకృష్ణ వర్ధంతి (2007) ఐన్‌స్టీన్ వర్ధంతి (1955)
19. చార్లెస్ డార్విన్ వర్ధంతి (1882)
22. లెనిన్ జయంతి (1870)
30. శ్రీ శ్రీ జయంతి (1910)

చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 240. ✆ 9290619550

E-Mail : voiceofcharwaka@gmail.com Website : www.charvaka.co.in




మానవుడే అత్యంత బలవంతుడు, జ్ఞాని. వేరే అతీతశక్తి ఏమీలేదు. మానవవాదాన్ని ఆరు పదాలలో క్లుప్తంగా ఇలా చెబుతారు. Think for yourself, Act for others నీ కోసం ఆలోచించు! పరులకోసం పాటుబడు! మానవవాదం చెప్పే ఐదు ప్రధాన విషయాలు.

1. సమాజ పరిణామం ఇతర జీవుల పరిణామంలాగానే జరిగింది. సమాజం తన కృషిలో అనేక సౌమర్థ్యాలను గడించింది.
2. విజ్ఞాన శాస్త్రాన్ని నమ్ముతుంది.
3. ఈ జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

   మరణానంతర జీవితం, పూర్వజన్మ పునర్జన్మలు లేవు. ఇతరులకు హాని కలుగకుండా ఎలా జీవించాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ వుండాలి.
4. నైతిక సూత్రాలు మన సమాజాభివృద్ధికి మనం రూపొందించుకున్నవే!
5. ప్రపంచాన్ని మరింత మెరుగైన దానిగా మార్చడానికి కృషిచేయాలి.

మానవ వాదానికీ, మానవతావాదానికి తేడా వుంది. మానవవాదం మన సమాజ మార్పుకు కృషిచేస్తుంది. మానవతావాదం అంటే మానవుడిలో సహజంగా వుండాల్సిన దయ, కరుణ, ప్రేమ, ఆప్యాయత, స్నేహం మొదలగు సుగుణాలు.

**నవ్యమానవవాదం (Radical Humanism)**

M.N. రాయ్ (1887-1954) విద్యార్థిదశలోనే స్వాతంత్ర్యం లక్ష్యంగా రహస్య విప్లవ కార్యకలాపాలలో పాల్గొన్నాడు. మార్క్సిజాన్ని అధ్యయనం చేశాడు. 1920లో రష్యాలో లెనిన్‌ను కలిశాడు. 1927లో చైనా కమ్యూనిస్ట్ పార్టీకి సలహాదారుడుగా వెళ్ళాడు. అక్కడ విఫలమయ్యాడు. పార్టీ నుండి బహిష్కృతుడయ్యాడు. రాడికల్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించాడు. 1948లో ఆ పార్టీని కూడా రద్దు చేసి మార్క్సిజానికి వ్యతిరేకంగా రాడికల్ హ్యూమనిజం సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు.

రాయ్ భౌతికవాదే, మార్క్సిజాన్ని మానవతావాదంగా మార్చాడని ఆయన అభిమానులు చెబుతారు. పదార్థము-చైతన్యము, శరీరం-మనస్సు, ఆర్థిక పునాది-భావ ఉపరి నిర్మాణంలో ఏది ప్రధానం? ఏది ద్వితీయం? అనేది తత్త్వశాస్త్రంలో మూలప్రశ్న అని మనకు తెలుసు. రాయ్ ఏం చెబుతాడో ఇప్పుడు చూద్దాం.

ప్రకృతి స్వతస్సిద్ధమైంది. సూత్రబద్ధంగా నడుస్తుంది. నక్షత్రాలు, గ్రహాలు ఒక పద్ధతిలో తిరుగుతాయి. నిర్జీవ పదార్థం నుండి జీవం పుట్టింది. జీవపరిణామంలో అత్యున్నత జీవి మానవుడు. అతనికో ఆలోచన వుంది. ఆ ఆలోచనకో హేతుబద్ధత వుంది. విచక్షణ వుంది. కార్యకారణ బంధాన్ని కనుగొనే శక్తి వుంది. ఆలోచనే భావంగా రూపొందుతుంది. భావం స్వతంత్ర అస్తిత్వం కలిగి వుంటుంది. ఒక ఆలోచన మరో ఆలోచనకి, ఒక భావం మరో భావానికి దారితీస్తాయి. భావ పరిణామం జరుగుతుంది. ఈ పరిణామం తార్కికమైంది. హేతుబద్ధమైంది. విప్లవకరమైనది. అందువల్ల ఒకసారి భావాలు ఏర్పడినాక అవి స్వేచ్ఛను, స్వతంత్రతను కలిగి వుంటాయి.

పదార్థాన్ని, చైతన్యాన్ని, సామాజిక పునాదిని, భావజాలాన్ని రాయ్ వేరుజేశాడు. వాటిమధ్య వుండే గతితార్కిక సంబంధాన్ని చూడ నిరాకరించాడు. చైతన్యం ప్రధానం. పదార్థం ద్వితీయం. భావజాలం ప్రధానం. ఆర్థిక పునాది ద్వితీయంగా భావించాడు. ఇది ఖచ్చితంగా మార్క్సిజాన్ని తిరగదోడటమే.

M.N. రాయ్ వర్గాలను, వర్గ సమాజాన్ని, వర్గ పోరాటాన్ని చూడ నిరాకరించాడు. సమాజంలో ఉండేది వర్గ పోరాటం కాదు, సహకారం అన్నాడు. ప్రభుత్వమనేది పాలనకోనం అందరూ కలసి అనివార్యంగా

## 2026

| బుద్ధ (మే) | | | | | | అసిత కేశ (జూన్) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 6 | 13 | 20 | 27 | బుధ | | 3 | 10 | 17 | 24 |
| | 7 | 14 | 21 | 28 | గురు | | 4 | 11 | 18 | 25 |
| 1 | 8 | 15 | 22 | 29 | శుక్ర | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | శని | | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | ఆది | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | సోమ | 1 | 8 | 15 | 22 | 29 |
| 5 | 12 | 19 | 26 | | మంగళ | 2 | 9 | 16 | 23 | 30 |

1. కార్మిక హక్కుల దినోత్సవం (1886)
5. ఫ్రెంచి విప్లవం
5. చైనా విప్లవ ప్రభుత్వ స్థాపన
5. కారల్ మార్క్స్ జననం (1818)
7. అల్లూరి సీతారామరాజు కాల్చివేత (1924)
8. తాపీ ధర్మారావు వర్ధంతి
10. భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం (1857)
18. బెర్ట్రాండు రస్సెల్ జననం (1872)
24. కోపర్నికస్ మరణం
28. పారిస్ కమ్యూన్ పతనం. (1871)

2. ఆంధ్రప్రదేశ్ / తెలంగాణా విభజన (2014)
   మార్కోని రేడియో కనుగొన్న రోజు
3. ఇండియా విభజన ప్రకటన
8. థామస్ పేన్ మరణం
15. శ్రీశ్రీ వర్ధంతి (1983)
18. మాక్సిం గోర్కీ వర్ధంతి (1936)
22. అసితకేశ కంబళ్ జయంతి.

ఏర్పరుచుకున్నదేగాని ఒక వర్గం మరొక వర్గాన్ని అణచివుంచే సాధనం కాదన్నాడు. రాజకీయ పార్టీల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సరికాదు, కార్మికవర్గ నియంతృత్వం పేరుతో ఒక పార్టీ పాలన సరికాదు. రాజకీయ వికేంద్రీకరణ, పార్టీ రహిత ప్రజాస్వామ్యమే మార్గమన్నాడు.

అన్నిటికి మూలం మనిషి. సమాజం కాదు, మనిషి ముఖ్యం. మనిషి అంటే మనస్సు. విప్లవమంటే ఉత్పత్తి విధానంలో మార్పు కాదు, మానసిక మార్పు. చరిత్రను నడిపించేది మనస్సు. మనస్సు భయం నుండి విముక్తి కావాలి. మూఢనమ్మకాల నుండి, పిడివాదం నుండి సంపూర్ణ స్వేచ్ఛను పొందాలి. సహజంగా హేతువాది అయిన మానవుడు శాస్త్రీయ విజ్ఞానం ద్వారా స్వేచ్ఛను పొందుతాడు. ఇదే రాయ్ రాడికల్ మానవతావాదం.

వర్గ సమాజాన్ని మార్క్స్ విశ్లేషించాడు. ఆర్థిక వనరులు కొందరి యాజమాన్యంలో వున్నాయి. ఆర్థిక పునాదే సమాజ పునాది. ఈ పునాది కనుగుణంగానే భావజాలం నిర్మింపబడుతుంది.

వర్గ సమాజంలో వర్గాలుంటాయి. వర్గ పోరాటం వుంటుంది. వర్గ భావాలుంటాయి. ఈ భావాలు ఎక్కడనుండి వస్తాయి? వర్గ పునాదినుండే వస్తాయి. వర్గపోరాటం దేనికోసం? ఆర్థిక వనరులపై యాజమాన్యం కోసం. ఏ విధంగా చూచినా వర్గ పునాది అన్నిటికి మూలంగా వుంది. బానిస సమాజం, ఫ్యూడల్ సమాజం, పెట్టుబడిదారీ సమాజం చారిత్రక గతి ఇలాగే సాగింది. భావాల్ని సమాజానికి భిన్నంగా మహామేధావుల నుండి స్వతంత్రంగా జనించిన సత్యాలుగా చూడటం తప్పు.

భావాలు ఆకాశం నుండి జారిపడవు. మన చుట్టూ వున్న ప్రపంచం నుండే వస్తాయి. సమాజం నుండే వస్తాయి. అదే చైతన్యంగా రూపొందుతుంది. "మానవుల మనుగడను నిర్ణయించేది వారి చైతన్యం కాదు. వారి సాంఘిక జీవన విధానమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది," – మార్క్స్.

## నాస్తికవాదం (Atheism)

ఇది దేవుడి ఉనికిని ప్రశ్నిస్తుంది. మత క్రతువులను విమర్శిస్తుంది. మతమౌఢ్యాన్ని, గుడ్డి నమ్మకాలనూ, తార్కికంగా ప్రశ్నిస్తుంది. వీటికి ప్రత్యామ్నాయంగా శాస్త్రీయహేతువాద దృక్పథాన్ని పాటిస్తుంది.

ఆస్తికవాదం ఎంత ప్రాచీనమో, నాస్తికవాదమూ అంతే ప్రాచీనం. ఇవి ఈ ప్రపంచాన్ని, సృష్టిని వ్యాఖ్యానించే రెండు తాత్త్విక దృక్పథాలు. ఆస్తికత్వానికి కీలకం భావవాదం. నాస్తికత్వానికి ప్రాణం భౌతికవాదం.

ఈ సమాజంలో కష్టాలకు, బాధలకూ, పూర్వజన్మలో చేసిన పాపాలే కారణమనీ, వాటిని మౌనంగా భరించకతప్పదనీ ఆస్తికులు భావిస్తారు. కానీ వీటన్నిటికీ కారణం మనముందున్న సమాజం, ప్రభుత్వమూ అని నాస్తికత్వం చెబుతుంది. అది దేవుడు వున్నాడనే వాదాన్ని ప్రశ్నిస్తుంది. మతాన్ని పాటించదు. నాస్తికత్వం ఇతరులపై ఆధారపడని సొంత వ్యక్తిత్వాన్ని పెంచుతుంది. వాస్తవ విజ్ఞాన దృష్టి కలిగివుంటుంది. సామాజిక సంక్షేమానికి సంబంధించిన దృక్పథాన్ని పెంచుతుంది. యుద్ధాలు, దౌర్జన్యాలను నిరసిస్తుంది. సాటి మనుషులను ప్రేమిస్తుంది. నియంతృత్వ భావన వుండదు. సమానత్వం, వాస్తవిక విజ్ఞానం, నీతివర్తనం మొదలగు సుగుణాలను పాటిస్తుంది.

ప్రాచీన భారతీయ భౌతికవాదమంటే చార్వాకమే. చార్వాక అంటే 'తీయని మాట' అని అర్థం. చార్వాకులు బహురంజకంగా మాట్లాడతారట. అందుకే ఆ పేరు వచ్చింది. 'లోకాయత' అని కూడా అంటారు. ఇది ప్రజల 'ప్రాపంచిక దృక్పథాన్ని' తెలియజేస్తుంది.

చార్వాకులు నాస్తికులు. భారత ఉపఖండంలో ప్రాచీన భౌతికవాదానికి నిర్మాణాత్మక రూపం యిచ్చినవారు.

చార్వాకులకు ముందే భౌతిక భావనలున్నాయి. కానీ వాటికి ఉద్యమంగా ఆచరణలో పెట్టింది చార్వాకులే.

## గోశాలి (జులై) 2026 వేమన (ఆగస్టు)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8 | 15 | 22 | 29 | బుధ | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | గురు | | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | శుక్ర | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | శని | 1 | 8 | 15 | 22 | 29 |
| 5 | 12 | 19 | 26 | | ఆది | 2 | 9 | 16 | 23 | 30 |
| 6 | 13 | 20 | 27 | | సోమ | 3 | 10 | 17 | 24 | 31 |
| 7 | 14 | 21 | 28 | | మంగళ | 4 | 11 | 18 | 25 | |

1. చార్వాక రామకృష్ణ జయంతి (1940)
4. అమెరికా స్వాతంత్ర్య దినం
   మేరీ క్యూరీ వర్ధంతి
   అల్లూరి సీతారామరాజు జయంతి
9. మఖ్ఖలి గోశాలి జయంతి
14. ఫ్రెంచి విప్లవ దినం
20. రాబర్ట్ గ్రీన్ ఇంగర్ సాల్ మరణం
21. చంద్రుడిపై మొదటి మానవుడి ప్రవేశం
24. గుర్రం జాషువా మరణం (1971)
25. చార్వాక అయ్యన్న వర్ధంతి
26. గోరా మరణం (1975)
26. ఫ్రాన్సిస్కో ఫెర్రర్ గార్డియా మరణం
28. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం (1914)

2. గ్రహంబెల్ మరణం
5. ఏంగిల్స్ మరణం (1895)
6. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జననం
6. హిరోషిమాపై ఆటంబాంబు ప్రయోగం (1945)
9. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభం
9. నాగసాకిపై ఆటంబాంబు ప్రయోగం (1945)
12. ఇంగర్‌సాల్ జననం
15. భారతదేశపు అధికారపు మార్పిడి
20. డా॥ నరేంద్ర దభోల్కర్ హత్య (2013)
23. సుభాష్‌చంద్ర బోస్ జననం
28. వేమన జయంతి
30. కల్బుర్గి హత్య

సాంఘిక, ఆర్థిక పోరాటాలు
బొమ్మ బొరుసు వంటివి !

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని
రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !

# చార్వాక కేలండర్



చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 240. ✆ 9290619550

E-Mail : voiceofcharwaka@gmail.com

Website : www.charvaka.co.in




దేవుడు లేడు. దెయ్యం లేదు. విధి అంటూ ఏదీ లేదు. స్వర్గ నరకాలు లేవు. శరీరమే ఆత్మ. శరీరం వున్నంతకాలం ఆత్మ లేదా చైతన్యం వుంటుంది. శరీరం లేనప్పుడు ఆత్మలేదు, చైతన్యం లేదు.

చార్వాకం జ్ఞాన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది.

అగ్నిహోత్రాదులు, యజ్ఞాలు, యజ్ఞోపవేతాలు ఇవన్నియు అమానుషులు, బుద్ధిలేనివారు, బతకలేక ఇతరులను మూర్ఖులను చేసి బతుకుతెరువు పొందాలనుకోనే బ్రాహ్మణుల పొట్టనింపడానికే. మతం అంటే ఇతరుల బలహీనతల్ని కొందరు తెలివిగలవాళ్ళు సొమ్ము చేసుకోవటమే.

చార్వాకుల మాటలు సూటిగా, సులభంగా వుంటాయి.

వేదాల ప్రామాణికాన్ని చార్వాకం తిరస్కరించింది. భారతీయ తత్త్వశాస్త్రంలో ఒక్క చార్వాకమే వర్ణవ్యవస్థను కూడా తిరస్కరించింది. చార్వాకులు వైదికులతో సైద్ధాంతికంగా పోరాడారు. ఉద్యమంగా నిలబడ్డారు. చార్వాకం ఆనాడు అట్టడుగు శూద్రుల, బానిసల గొంతుక.

ప్రజలను పీడించేవారిలో అత్యధికులు ఆస్తికులే! వారు తాము చేసే పాపాల ప్రక్షాళనకు గుడులు కట్టించడం, ఖరీదైన ఆభరణాలు దేవుడికి సమర్పించడం, అట్టహాసంగా మతపరమైన ఉత్సవాలను నిర్వహించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ప్రజాపీడకులలో కొంతమంది నాస్తికులుగా కూడా వుంటారు. వారు దేవుడి ఉనికిని నమ్మరు. పూజలు చేయరు. ఆచారాలు పాటించరు, గుడ్డి నమ్మకాలను వ్యతిరేకిస్తారు. కానీ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు సూత్రధారులుగా వుంటారు. ఇటువంటి వారి నాస్తికత్వం నిజమైన నాస్తికత్వం కాదు. కేవలం దేవుడు లేడు అనడమే నాస్తికత్వం కాదు. దైవభావన చుట్టూ అల్లుకొని వున్న దుర్గుణాలను వదిలించుకోనివాడు నాస్తికుడు కాదు.

## మార్క్సీయ నాస్తికవాదం (Marxist Atheism)

దీనిని చార్వాక రామకృష్ణ రూపొందించి ప్రచారం చేశారు.

19వ శతాబ్ధంలో భారతదేశాన్ని అత్యంత ప్రభావితం చేసిన సిద్ధాంతాలలో మార్క్సిజం ఒకటి. మార్క్సిజం ఒక సైన్స్. సామాజికాభివృద్ధికి సంబంధించిన సైన్స్.

సైన్స్‌లో సృజనాత్మకత ఉంటుంది. అది పిడివాదం కాదు. సైన్స్‌లో సత్యానికి, అసత్యానికి మధ్య నిరంతర ఘర్షణ వుంటుంది. ఈ ఘర్షణలోనే సైన్స్ మరింత అభివృద్ధి చెందుతుంది. మార్పు అనివార్యం. గుణాత్మకం. మార్క్సిజం ఇందుకు మినహాయింపు కాదు.

మార్క్స్ సిద్ధాంతాన్ని, నాస్తికత్వ సిద్ధాంతాన్ని మేళవించి, ఆర్థిక సాంఘిక పోరాటాలు ఒకే నాణేనికి రెండు వైపులు – కనుక ఈ పోరాటాలు విడివిడిగా గాక జమిలిపోరాటాలుగా వుండాలన్నారు. ప్రజలందరూ శాస్త్రీయ ఆలోచనతో చైతన్యవంతులైతే సామాజిక పోరాటం తేలిగ్గా విజయవంతమౌతుందని భౌతికవాదులలో కొందరు అంటారు. మార్క్స్ వాదాన్ని నమ్మేవారు ముందు ఆర్థిక, సామాజిక వ్యవస్థను కూలదోసి సమసమాజ స్థాపన చేస్తే – ఉపరితలంలో వున్న అశాస్త్రీయ భావజాలం తేలిగ్గా తుడిచిపెట్టుకు పోతుందంటారు. కానీ, సాంఘిక, ఆర్థిక పోరాటాలు ఏకకాలంలో సాగటమే సరైనదని మార్క్సీయ నాస్తికవాదం చెబుతుంది.

తత్త్వశాస్త్రంలో పదార్థమే ప్రాథమికమని చెప్పేది భౌతికవాదం కాగా, పదార్ధ పరిణామాన్ని, అభివృద్ధిని పరిశీలించే విధానం, దానిని అధ్యయనం చేసి అర్థం చేసుకోవడంలో అవలంబించే పద్ధతి గతితర్కం. పదార్ధ చలనానికి మూలాన్ని, అది ఎలా, ఎటుగా పయనించుతుందో తెలియజేసేదే గతితార్కిక సూత్రం.

## పెరియార్ (సెప్టెంబర్) 2026 పాయసి (అక్టోబర్)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 30 | 2 | 9 | 16 | 23 | బుధ | | 7 | 14 | 21 | 28 |
| | 3 | 10 | 17 | 24 | గురు | 1 | 8 | 15 | 22 | 29 |
| | 4 | 11 | 18 | 25 | శుక్ర | 2 | 9 | 16 | 23 | 30 |
| | 5 | 12 | 19 | 26 | శని | 3 | 10 | 17 | 24 | 31 |
| | 6 | 13 | 20 | 27 | ఆది | 4 | 11 | 18 | 25 | |
| | 7 | 14 | 21 | 28 | సోమ | 5 | 12 | 19 | 26 | |
| 1 | 8 | 15 | 22 | 29 | మంగళ | 6 | 13 | 20 | 27 | |

1. అజాద్ హిందూఫౌజ్ స్థాపన
3. రెండో ప్రపంచయుద్ధం ప్రారంభం
3. వెస్టర్ మార్క్ జననం
3. జాతీయ పౌరహక్కుల దినం
5. ఫ్రాన్సిస్ రైట్ జననం,
9. మావో సె టుంగ్ మరణం (1976)
10. చిట్యాల ఐలమ్మ మరణం (1985)
17. ఇ.వి. పెరియార్ జననం (1879)
18. కోవూరు మరణం (1978)
19. తాపీ ధర్మారావు జయంతి
25. లూషన్ జననం
26. చార్లెస్ బ్రాడ్లా జననం (1833)
28. భగత్‌సింగ్ జననం (1907)
28. మొదటి అంతర్జాతీయ సంస్థ స్థాపన
28. గుర్రం జాషువా జయంతి (1895)

1. చైనా రిపబ్లిక్ దినోత్సవం (1949)
11. పాయసి జయంతి
18. థామస్ ఆల్వా ఎడిసన్ మరణం (1931)
19. లూషన్ మరణం (1936)
22. కొమరంభీం జయంతి
24. ఐక్యరాజ్యసమితి అవతరణ (1945)
31. పూర్ణకాశ్యప జయంతి

సాంఘిక, ఆర్థిక పోరాటాలు
బొమ్మ బొరుసు వంటివి !

అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని
రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !

# చార్వాక కేలండర్




చార్వాక ఆశ్రమం నిడమర్రు - 522 240. ✆ 9290619550

E-Mail : voiceofcharwaka@gmail.com    Website : www.charvaka.co.in




మార్క్సిజం గతితార్కిక భౌతికవాదాన్ని సమర్థిస్తుంది. అంటే ఈ భౌతిక ప్రపంచమంతా నిరంతరం చలనంలో వుండి అభివృద్ధి వైపు పయనిస్తుందని నమ్ముతుంది. దీనిని సమాజంలోని పరిణామాలకు అన్వయించే చారిత్రక భౌతికవాదం ద్వారా ఈ సిద్ధాంతం పటిష్టమౌతుంది.

**పైన పేర్కొన్న అన్ని భౌతికవాదాలలో వున్న సాధారణ అంశాలు :**

1. మన కళ్ళముందున్న ప్రపంచమే వాస్తవం. వేరే దైవ ప్రపంచం అంటూ లేదు.
2. మరణం అంటే పంచభూతాలలో కలసిపోవడమే.
3. పరమాత్మ, జీవాత్మలు లేవు గనుక మరణానంతరం లేని ఆత్మల కొరకు రూపొందించిన శ్రాద్ధకర్మలు చేయడం అవివేకం.
4. పూర్వజన్మ, పునర్జన్మలు లేవు. మనిషికి వున్నది ఒక్క జీవితమే. దానిని సక్రమంగా ఉపయోగించుకోవాలి.
5. మతపరమైన ఆచారాలు, పండుగలను పాటించనక్కర్లేదు.

**ఇవిగాక భౌతికవాదులు కృషిచేయాల్సిన ప్రత్యేక అంశాలు :**

1. ప్రజలందరి సమానత్వం, సమాన అవకాశాలు గుర్తించడం.
2. ప్రజలందరికీ విద్యావకాశాలు, అర్హులైన వారికి ఉద్యోగావకాశాలు కోరడం.
3. అశాస్త్రీయ పండుగలు, జాతరల స్థానంలో ప్రత్యామ్నాయంగా శాస్త్రీయ విజ్ఞానశాస్త్ర మేళాలు, నాస్తికమేళాలు మొదలైనవి సృష్టించి వాటిని పాటించడం – ప్రచారం చేయడం.
4. ప్రజలు చేసే ఆర్థిక, సామాజిక పోరాటాలలో పాల్గొనడం లేదా వాటిని సమర్థిస్తూ ప్రచారం చేయడం.
5. దళితులు, మైనారిటీలు, స్త్రీల ఉద్యమాలను సమర్థించడం, పాల్గొనడం.
6. వివిధ సమస్యలపై ప్రజాకళారూపాలను రూపొందించడం ప్రదర్శించడం.
7. మంచి వక్తలుగా అభివృద్ధి చెంది శాస్త్రీయ ఆలోచనలను ప్రచారం చేయడం.
8. కుల నిర్మూలనలో భాగంగా కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించడం.

* * * * *

చారిత్రక భౌతికవాదం ప్రకారం వాస్తవిక జీవితంలోని ఉత్పత్తి, పునరుత్పత్తి చివరగా నిర్ణాయక శక్తి అవుతుంది. మార్క్సుగాని నేను గాని అంతకు మించి ఏమీ చెప్పలేదు. అందువల్ల దీనికి ఎవరైనా ఆర్థిక అంశం ఒక్కటే నిర్ణాయక శక్తి అని అర్థం తీస్తే దానిని అర్థ రహితమైన శుష్క సమాసంగా మార్చివేసినవారవుతారు. రాజకీయ, న్యాయ, తాత్త్విక సిద్ధాంతాలు, మత దృక్పథాలు వాటి మీద నుంచి వచ్చిన ఆలోచనా విధానాలు కూడా చారిత్రక పోరాటాలమీద వాటి ప్రభావాన్ని చూపుతాయి. చాలా సందర్భాల్లో ప్రత్యేకంగా వాటి స్వరూపాన్ని నిర్ణయిస్తాయి. – ఎంగెల్స్

మన ప్రచారంలో నాస్తిక ప్రచారం గూడా తప్పకుండా కలిసేవుంటుంది. నిరంకుశ ఫ్యూడల్ ప్రభుత్వం గతంలో నిషేధించిన సైంటిఫిక్ సాహిత్య ప్రచురణ, ప్రస్తుతం మన పార్టీ పనికి చెందిన విభిన్న రంగాల్లో ఒకటిగా రూపొందాలి. 18వ శతాబ్దానికి చెందిన ఫ్రెంచి విజ్ఞానవేత్తల, నాస్తికుల రచనలను అనువదించి వారి భావాల్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలని, జర్మన్ సోషలిస్టులకి ఏంగెల్స్ ఇచ్చిన సలహాని మనం ఇప్పుడు పాటించాలి. – లెనిన్

## శంబూక (నవంబర్)    2026    అంబేద్కర్ (డిసెంబర్)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 4 | 11 | 18 | 25 | బుధ | 30 | 2 | 9 | 16 | 23 |
| | 5 | 12 | 19 | 26 | గురు | 31 | 3 | 10 | 17 | 24 |
| | 6 | 13 | 20 | 27 | శుక్ర | | 4 | 11 | 18 | 25 |
| | 7 | 14 | 21 | 28 | శని | | 5 | 12 | 19 | 26 |
| 1 | 8 | 15 | 22 | 29 | ఆది | | 6 | 13 | 20 | 27 |
| 2 | 9 | 16 | 23 | 30 | సోమ | | 7 | 14 | 21 | 28 |
| 3 | 10 | 17 | 24 | | మంగళ | 1 | 8 | 15 | 22 | 29 |

7. రష్యా ప్రజాతంత్ర ప్రభుత్వ అవతరణ (1917)
   మేడమ్ క్యూరీ జయంతి
10. సి.పి. బ్రౌన్ జయంతి
11. మొదటి ప్రపంచ యుద్ధం (1917)
15. గోరా జననం (1902)
20. వెస్టర్ మార్క్ మరణం
24. సైంటిఫిక్ థాట్ డే (ది ఆరిజన్ ఆఫ్ ది స్పీషీస్ పుస్తక ప్రకటన)
28. జ్యోతిరావు పూలే మరణం (1890)
28. ఏంగిల్స్ జననం (1820)

6. డా॥ బి.ఆర్. అంబేద్కర్ మరణం (సమతా దినోత్సవం) (1956)
6. బాబ్రీ మసీదు కూల్చివేత (1992)
9. డా॥ కొట్నీస్ వర్ధంతి
10. ఆల్ఫ్రెడ్ నోబుల్ వర్ధంతి
10. అంతర్జాతీయ మానవ హక్కుల దినం (1896)
13. ఫ్రాన్సీస్ రైట్ మరణం (1853)
17. రైట్ సోదరుల మొదటి ఆకాశయానం (1903)
18. సంజయ వేలట్టిపుత్త జయంతి
20. స్టాలిన్ జయంతి (1879)
24. ఇ.వి. పెరియార్ మరణం (1973)
25. మనుస్మృతి దహన దినోత్సవం
26. మావో సెటుంగ్ జననం (1893)
29. సైమ్సు మరణం